తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
23 ఫిబ్రవరి 2024
సంపుటి: 01
సంచిక: 266
పేజీలు: 8
వెల రూ.5.00

Epaper: www.tharangalu.com
Published From:Hyderabad, Circulated to: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,Sangareddy,Warangal,Kurnool,Kadapa, Amaravathi,Krishna

## సరైన ఆధారాలు లేవంటూ అమెరికా కోర్టు తీర్పు..!



- ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్

డెస్క్ : అమెరికాలో తెలుగు విద్యార్థిని జాహ్నవి కందులను తన వాహనంతో ఢీకొట్టి చంపిన అమెరికన్ పోలీస్‌పై సరైన ఆధారాలు లేవంటూ అమెరికా కోర్టు విడుదల - మిగతా 02లో..

## మంచిరోజు చూసుకుని చెప్తా



- వైసీపీ ఎంపీ కృష్ణ దేవరాయలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ స్తబ్ధుగా ఉన్న నాయకులు మంచి ముహూర్తం చూసుకుని అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పార్టీలు వీడిన నాయకులు ఏ పార్టీలో చేరితే భవిష్యత్ - మిగతా 02లో..

## ఆసియా ఖండంలోనే అతిపెద్ద అడవిబిడ్డల జాతరగా మేడారం



- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

**తరంగాలు/ మేడారం:** తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి చారిత్రక ప్రతీకలుగా, ఇలవేల్పులుగా సబ్బండ వర్గాల చేత పూజలందుకుంటున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా - మిగతా 02లో..

## నన్నే అరెస్ట్ చేపిస్తావా జగన్
# నీ అంతు చూస్తా..



- సొంత అన్న, సీఎం జగన్‌కి షర్మిల వార్నింగ్
- ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని అడిగితే ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు
- జాబ్ క్యాలెండర్ ఏమైంది
- నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా నోటిఫికేషన్లు ఎందుకు ఇవ్వడం లేదు

**తరంగాలు/గుంటూరు:** నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వాన్ని అడిగితే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని నిలదీశారు. పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా నోటిఫికేషన్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రభుత్వాన్ని కడిగిపారేశారు. మెగా డీఎస్సీ పేరుతో సీఎం జగన్ దగా డీఎస్సీ ఇచ్చారని మండిపడ్డారు. గురువారం షర్మిల మీడియాతో మాట్లాడుతూ... వైఎస్ వారసత్వం అంటే ఇదేనా అని సూటిగా ప్రశ్నించారు. మహిళనని కూడా చూడకుండా తనను రాత్రి సమయంలో పోలీసు స్టేషన్‌లో ఉంచారని విరుచుకుపడ్డారు. పోలీసులు అరెస్ట్ చేసే సమయంలో తన చేతికి గాయమైందని షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు. 'నన్నే అరెస్ట్ చేపిస్తావా.. జగన్ నీ అంతు చూస్తా' అంటూ సొంత అన్న, సీఎం జగన్‌కి షర్మిల మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఈ రోజు తన పరిస్థితిని చూసి తన తండ్రి దివంగత మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి ఆత్మ క్షోభిస్తుందని, తన తల్లి ఎంతో బాధపడుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయంలో వినతి పత్రం ఇద్దామని వస్తే ఎవ్వరూ అందుబాటులో లేని పరిస్థితి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు సచివాలయానికి ఎందుకు రారని ప్రశ్నించారు. చివరకు సీఎస్ కూడా సచివాలయంలో ఉండరన్నారు. ప్రజా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని నిలదీశారు. ఏపీలో అసలు పరిపాలన లేదన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం కాపాడట్లేదని మండిపడ్డారు. పోలవరం ఇంకా పూర్తి చేయలేకపోయారని చెప్పారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్
# పనులపై దృష్టి

- యాదాద్రి పవర్ ప్లాంట్‌లో సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం చేయాలి
- విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించాలి



**తరంగాలు/ హైదరాబాద్ :** రాష్ట్రంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య పొలిటికల్ వార్ నడుస్తోంది. అయితే అధికార యంత్రాంగం మాత్రం విద్యుదుత్పత్తి ప్రారంభించే దిశగా సన్నాహాలు చేస్తోంది. వైటీపీఎస్‌లో కీలకమైన ప్రజాభిప్రాయసేకరణ కూడా పూర్తవడంతో పనులు వేగవంతం చేయాలని జెన్‌కో ఇంజనీర్లు, కాంట్రాక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసి మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఐదు యూనిట్లకు - మిగతా 02లో..

## గుంతకల్లు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిపై ఎడతెగని
# సస్పెన్స్



**తరంగాలు/ అనంతపురం :** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిపై ఎడతెగని సస్పెన్స్ కొనసాగుతుంది. కొద్ది రోజుల క్రితం ఓ పోలీస్ అధికారి గుంతకల్ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా ఉంటాడంటూ ప్రచారం జోరుగా సాగింది. తాజాగా వైసీపీ మంత్రి గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలో నిలుస్తారు అని ప్రచారం ఊపందుకుంది. అంతే కాకుండా తనకు ఆలూరు వైసీపీ టికెట్ రాకుండా చేసిన నలుగురు బ్రదర్స్?ను ఖచ్చితంగా ఓడించి తీరుతానని.. అందులో ఒకరు గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి కూడా ఉండడంతో గుమ్మనూరు శపథం చేసినట్టు కూడా ప్రచారం సాగింది. గత వారం, పది రోజుల నుంచి అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి రేసులో గుమ్మనూరు జయరాం పేరు ప్రధానంగా వినిపిస్తుంది. కర్నూలు జిల్లా ఆలూరు వైసీపీ టికెట్ లేదని అధిష్టానం చెప్పడంతో సైలెంట్?గా ఉన్న గుమ్మనూరు జయరాం చాప కింది నీరులా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఆలూరు నియోజకవర్గానికి - మిగతా 02లో..



# ఇసుకేస్తే రాలని జనం

## అన్ని దారులు మేడారం వైపే

**తరంగాలు/మేడారం :** ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలంలో కొలువుదీరిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు భక్తులు పోటెత్తారు. భారీగా బంగారం (బెల్లం), చీరె-సారే, పూలు, పండ్లు, గాజులు, పసుపు-కుంకుమలతో, ముడుపులు కట్టి మొక్కులు సమర్పించుకుంటున్నారు. మహాజారతలో రెండోరోజు ఫిబ్రవరి 22న సమ్మక్క తల్లి సాయంత్రం గద్దెపైకి వస్తుంది. గురువారం ఉదయం ఆరు గంటల నుంచే పూజా కార్యక్రమాలు మొదలవుతాయి. మొదటగా గిరిజన పూజారులు మేడారం సమీపంలోని చిలుకల గుట్టకు వెళ్ళి వెదురు కర్రలు తీసుకొచ్చి గద్దెలపై పెట్టి పూజిస్తారు. ఆ తర్వాత సమ్మక్క పూజా - మిగతా 02లో..



# ఎప్పటికైనా న్యాయమే గెలుస్తది

- కాలమే అన్నింటికి సమాధానం చెప్తుంది
- పల్లవి ప్రశాంత్‌కు కోర్టులో ఊరట

మిగతాది 2లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
శుక్రవారం, 23-02-2024

## మంచిరోజు చూసుకుని చెప్తా

– మొదటి పేజీ తరువాయి

బంగారు బాట పడుతుందని అడిగి జోస్యం చెప్పించుకుంటున్నారు. గుంటూరు జిల్లా నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు కృష్ణ దేవరాయలు 2019లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప టీడీపీ ప్రత్యర్థి రావుపాటి సాంబశివరావుపై గెలుపొందారు. 2024 అసెంబ్లీతో పాటు పార్లమెంట్‌కు ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో వైసీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ అభ్యర్థుల మార్పుపై మూడు నెలలుగా కసరత్తులు చేస్తున్నారు. దీంట్లో భాగంగా వచ్చే ఎన్నికల్లో ఆయనకు టికెట్‌పై స్పష్టత రాకపోవడంతో వైసీపీకి రాజీనామా చేశారు.

ఇటీవల నరసరావుపేట ఎంపీ స్థానానికి నెల్లూరు జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్‌ను ఇన్‌చార్జ్‌గా నియమించారు. దాదాపు రాబోయే ఎన్నికల్లో అనిల్ కుమార్ పేరు ఖరారు కావడంతో ఇక ఏదో ఒక పార్టీలో చేరాలని, మంచి ముహూర్తం చూసుకుని ఏ పార్టీలో చేరుతాననే విషయాన్ని వెల్లడిస్తానని కృష్ణ దేవారాయ వెల్లడించారు. వైసీపీలోకి వెనక్కు వచ్చే ఆలోచన లేదని ఆయన స్పష్టం చేశారు. తాను విశ్వాస ఘాతానికి పాల్పడ్డానని కామెంట్లు చేసే వాళ్ళు మనస్ఫూర్తిగా మాట్లాడుతున్నారో లేక వేరే వాళ్ళ స్క్రిప్ట్ లు చదువుతున్నారో తేల్చుకోవాలని అన్నారు.

## సరైన ఆధారాలు లేవంటూ అమెరికా కోర్టు తీర్పు..!

– మొదటి పేజీ తరువాయి

చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంలో అమెరికా రాయబార కార్యాలయం వెంటనే జోక్యం చేసుకొని అమెరికా ప్రభుత్వ వర్గాలతో మాట్లాడి జాహ్నవి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కేటీఆర్ కోరారు. విదేశాంగశాఖ మంత్రి డాక్టర్ జయశంకర్ వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకొని, అమెరికా ప్రభుత్వంతో మాట్లాడి స్వతంత్రంగా ఎలాంటి పక్షపాతం లేకుండా విచారణ జరిగేలా ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అనేక ఉన్నత లక్ష్యాలతో అమెరికా వెళ్లి ఈ ప్రమాదంలో చనిపోవడం అత్యంత విషాదకరమని.. ఆమెకి జరగాల్సిన న్యాయం జరగకుండా కేసు తేలిపోవడం అంతకన్నా బాధాకరమన్నారు. గత సంవత్సరం జనవరిలో సియాటెల్ నగరంలో కెవిన్ దేవ్ అనే పోలీస్ అధికారి 115 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న తన కారు ఢీకొనడంతో జాహ్నవి మరణించింది. అయితే ఆ సంఘటన జరిగిన వెంటనే పోలీస్ అధికారి జరిగిన ప్రమాదం గురించి బాధపడకుండా.. వర్ణ వివక్షతో మాట్లాడుతున్న వీడియో వెలుగు చూసింది. దీంతో ఆ పోలీస్ అధికారి కావాలనే ఢీకొట్టి చంపారని.. పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

## ఆసియా ఖండంలోనే అతిపెద్ద అడవిబిడ్డల జాతరగా మేడారం



– మొదటి పేజీ తరువాయి

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. రెండేండ్లకోసారి జరిగే మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద అడవిబిడ్డల జాతరగా తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొనసాగిన ఆత్మగౌరవ పోరాటంలోనూ సమ్మక్క సారలమ్మ అందించిన స్ఫూర్తి ఇమిడి ఉన్నదని ఈ సందర్భంగా కేసీఆర్ పేర్కొన్నారు. ఒకనాడు కల్లోలిత ప్రాంతంగా నాటి సమైక్య పాలకుల ఏలుబడిలో అలజడులకు గురైన గోదావరి లోయ పరివాహక ప్రాంతం నేడు సాగునీటి జీవజలంతో సస్యశ్యామలమై ప్రజల జీవితాల్లో సాంత్వన నింపిందని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి దేశవ్యాప్తంగా తల్లుల దర్శనార్థం కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా చూడాలని వనదేవతలను ప్రార్థించారు.

## మోదీ పాలనలోనే దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉంది

- మూడో సారి మోదీ ప్రధాని అవడం ఖాయం



**తరంగాలు/ ఆదిలాబాద్:** మూడోసారి కూడా నరేంద్రమోదీ ప్రధాని అవడం ఖాయమని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం బీజేపీ విజయ సంకల్ప యాత్రలో ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ... మోదీ పాలనలోనే దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉందని చెప్పారు. ప్రపంచ దేశాలన్నీ ఇండియా వైపు చూస్తున్నాయన్నారు. ఒకప్పుడు ఇండియాను అవమానించిన అగ్ర రాజ్యాలు ఇప్పుడు మన మెప్పు కోసం ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిని మోదీ సమర్థ వంతంగా ఎదుర్కొన్నారని.. అగ్ర రాజ్యాలన్నీ ఈ విషయంలో చేతులెత్తేసిన సమయంలో ప్రపంచానికి మోదీ అండగా నిలిచారని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్ పనులపై దృష్టి

– మొదటి పేజీ తరువాయి

జూన్ 26, 2017న కేంద్ర పర్యావరణ శాఖ అనుమతినిచ్చింది. అదే ఏడాది అక్టోబరు 17న రూ.29 వేల కోట్ల అంచనా వ్యయంతో జెన్ కో నిర్మాణం ప్రారంభించి.. భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఇఎల్)కు నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ దేశంలోనే అతిపెద్ద థర్మల్ పవర్ ప్లాంటుగా మారనుంది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనంగా దాటడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది.

**ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయసేకరణ..**

వెలువడే కాలుష్యంతో నల్లమల అభయారణ్యంలో వన్యప్రాణులపై తీవ్ర ప్రభావం పడుతుందని, కేంద్రం జారీచేసిన ఈసీని రద్దు చేయాలంటూ ముంబయికి చెందిన కన్సర్వేషన్ యాక్షన్ ట్రస్ట్, విశాఖకు చెందిన సమత అనే స్వచ్ఛంద సంస్థలు ఎన్జీటీలో కేసులు వేశాయి. దీంతో ఎన్జీటీ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తికి ఇచ్చిన పర్యావరణ అనుమతిని నిలిపివేసింది. కీలకమైన పర్యావరణ అంశాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలమేరకు అధికారులు ఈ నెల 20న రెండోసారి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ప్రజాభిప్రాయసేకరణలో వచ్చిన అభిప్రాయాలన్నింటినీ కేంద్ర పర్యావరణ శాఖకు నివేదించేందుకు జెన్‌కో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర పర్యావరణశాఖ త్వరలో నిర్వహించే సమావేశంలో ఈ నివేదికను సమర్పించడం ద్వారా జెన్‌కో ఈ ప్లాంటులో విద్యుదుత్పాదన చేపట్టేందుకు అనుమతులు కోరనుంది.

**పనుల వేగవంతం పై దృష్టి సారింపు..**

పవర్ ప్లాంట్?కు కీలకమైన పర్యావరణ అనుమతిపై ఎన్జీటీ కొర్రీలు వేయడం, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారడం, పలు ఆటంకాలు రావడంతో కొన్నాళ్లుగా వైటీపీఎస్?లో పనులు మందగించాయి. ఇప్పటికే రెండు యూనిట్ల పనులు 80శాతం మేర, మిగిలిన మూడు యూని ట్లు 70శాతం మేర పూర్తయ్యాయి. విద్యుత్‌ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ నుంచి తరలించేందుకు 22 కిలోమీటర్ల మేర చేపట్టిన పైపు లైన్ పనులు, రిజర్వాయర్ నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. దామరచర్ల మండలం విష్ణుపురం రైల్వేస్టేషన్ నుంచి యాదాద్రి థర్మల్ ప్లాంట్ వరకు 8.5 కిలోమీటర్ల మేర రైల్వేలైన్ కూడా నిర్మిస్తున్నారు. హైటెన్షన్ విద్యుత్‌లైన్ టవర్ల నిర్మాణాలు ప్రగతిలో ఉన్నాయి.

వీటితో పాటు బిల్లులు పెండింగ్‌లో ఉండటం, సామగ్రి సరఫరా నిలిచి పోవడంతో సివిల్ పనుల నిర్వహణ నిలిచిపోయాయి. ఇటీవల నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ విజయ వంతంగా ముగియడంతో ప్లాంట్ పనులపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో యాదాద్రి పవర్ ప్లాంట్ పనులపై సమీక్ష జరిపారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన ఒకటి, రెండు నెలల్లో జరిగే సమావేశంలో పర్యావరణ అనుమతులు వచ్చే అవకాశం ఉందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈలోగా మొదటి దశలోని రెండు యూనిట్ల పనులను యుద్ధ ప్రాతిపదికన కొనసాగించాలని అధికారులు నిర్ణయించారు. ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా స్థానికులు లేవనెత్తిన ఉంచాలని దశలవారీగా పరిష్కరించాలని, సెప్టెంబరు నాటికి ఈ యూనిట్లను విద్యుదుత్పత్తికి సిద్ధం చేయాలని అధికారులు నిర్ణయించారు.

# ఇసుకేస్తే రాలని జనం

– మొదటి పేజీ తరువాయి

మందిరం నుంచి పసిడి కుండలను తెచ్చి గద్దెలపై నెలకొల్పుతారు. తర్వాత మళ్ళీ చిలుకల గుట్టకు వెళ్తారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో సమ్మక్కను గద్దెపైకి తీసుకువచ్చే మహాఘట్టం మొదలవుతుంది. తల్లి రూపాన్ని చేతపట్టుకున్న మరుక్షణమే ప్రధాన వడ్డె తన్మయత్వంతో పరుగు పరుగున గుట్ట దిగుతాడు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపి వనదేవతకు ఆహ్వానం పలుకుతారు. సమ్మక్క రాకతో మేడారం మొత్తం శివసత్తుల పూనకాలతో హోరెత్తి ఊగిపోతుంది. దారి పొడవునా భక్తుల జన ప్రవాహం సాగుతుంది..అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడంలో భాగంగా జంతు బలులు ప్రారంభమవుతాయి. కుంకుమ భరణిని గద్దెలపైకి చేర్చిన తర్వాత మహా జాతర లాంఛనంగా ప్రారంభమవుతుంది.గద్దెలపైకి సమ్మక్క–సారమ్మ వనదేవతలు ఆసీనులైన మూడో రోజు భక్తులు పోటెత్తుతారు. ముందుగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించిన అమ్మవార్లను దర్శించుకుంటారు. కానుకలు చెల్లిస్తారు. వన దేవతలను ఆడపడుచులుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, చీరె, సారె, పెడతారు. ఒడిబియ్యం పోస్తారు. తలనీలాలు సమర్పించుకుంటారు. ఎత్తు బంగారం నైవేద్యాలుగా పెడతారు.మేడారం మహా జాతరలో నాలుగోరోజు సమ్మక్కను చిలుకల గుట్టకు, సారలమ్మను కన్నెపల్లికి, గోవింద రాజును కొండాయికి, పగిడిద్ద రాజును పూనుగొండ్లకు కాలనడకన తీసుకెళ్తారు. ఇలా దేవతలు వన ప్రవేశం చేయడంతో మహాజాతర ముగుస్తుంది. సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల సమయంలో ఈ క్రతువు ముగుస్తుంది. సమ్మక్క చిలుకల గుట్టపైకి, సారలమ్మ కన్నెపెల్లికి తరలివెళ్ళిన తర్వాత భక్తులు తిరుగు పయనమవుతారు. మళ్ళీ రెండేళ్ళపాటు భక్తులు తల్లుల రాక కోసం వేచి చూస్తుంటారు.

# గుంతకల్లు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిపై ఎడతెగని సస్పెన్స్

– మొదటి పేజీ తరువాయి

ఆనుకునే ఉన్న గుంతకల్‌పై గుమ్మనూరు జయరాం కన్నేసినట్లు తెలుస్తోంది. గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గాన్ని ఎందుకు ఎంచుకున్నారంటే, సరిహద్దులో ఉన్న బళ్లారిలో గుమ్మనూరు జయరాం సోదరుడు మంత్రిగా ఉన్నారు. అదేవిధంగా కాస్తో.. కూస్తో బళ్ళారి అదేవిధంగా గుంతకల్లులో ఆయన బంధు వర్గం, సామాజిక వర్గం బలంగా ఉంది. దీంతో మంత్రి గుమ్మనూరు జయరాం గుంతకల్లు టిడిపి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి గత కొద్ది రోజులుగా గుమ్మనూరు జయరాం కుమారుడు ఈశ్వర్ గుంతకల్లు టిడిపి నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగితే.. గడిచిన వారం, పది రోజులుగా ఏకంగా మంత్రి గుమ్మనూరు జయరాం గుంతకల్లుకు వస్తున్నారని ప్రచారం జోరందుకుంది. గుంతకల్లు నియోజకవర్గంలో గెలుపోటములు నిర్ణయిం చేది బీసీ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లే. అందులో కూడా ప్రధానంగా 25% ఓటు బ్యాంకు బోయ సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారు. గుమ్మనూరు జయరాం గుంతకల్లు నుండి పోటీ చేస్తే తనకు కలిసి వస్తుంది అన్న కోణంలో పోటీకి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ ప్రచారానికి బలం చేకూర్చే విధంగా అటు గుమ్మనూరు జయరాం సోదరుడు నారాయణ రెండు రోజుల క్రితం గుంతకల్లు వచ్చి కొంతమంది సన్నిహితులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.

# ఎప్పటికైనా న్యాయమే గెలుస్తది

- కాలమే అన్నింటికి సమాధానం చెప్తుంది
- పల్లవి ప్రశాంత్‌కు కోర్టులో ఊరట

**తరంగాలు/ హైదరాబాద్ :** బిగ్‌బాస్ రియాల్టీ షో సీజన్ 7 విజేత పల్లవి ప్రశాంత్‌కు నాంపల్లి కోర్టులో ఊరట లభించింది. గతేడాది డిసెంబర్ నెలలో విధ్వంసం, అల్లర్లు, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు నష్టం కలిగించిన కేసులో ప్రశాంత్.. అతడి సోదరుడు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. ఈ కేసుపై విచారణ నాంపల్లి కోర్టు అతడికి 14 రోజుల రిమాండ్ విధించింది. జైలుకు వెళ్లిన రెండు రోజుల తర్వాత షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్ పై విడుదలైన ప్రశాంత్ కోర్టు కండిషన్స్ ప్రకారం.. ప్రతి నెల జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట హాజరై సంతకం చేయాల్సి ఉంటుంది. ఇక ఇప్పుడు ఈ కేసులో ప్రశాంత్ కు ఊరట లభించింది. ఇక పై అతను జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట హాజరు కానవసరం లేదని కోర్టు పేర్కొంది. కోర్టు విధించిన రెండు నెలల గడువు పూర్తి కావడంతో ప్రశాంత్ తరపు లాయర్లు రిలాక్సేషన్ పిటిషన్ దాఖలు చేయగా.. దీనిపై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు ఈ



మేరకు ఆదేశాలు జారీ చేసింది. ప్రశాంత్ తోపాటు.. అతడి సోదరుడు ఇకపై పోలీసులు ఎదుట హాజరు కావాల్సిన అవసరం లేదని తెల్చి చెప్పింది. దీంతో ఈ కేసులో ప్రశాంత్‌కు బిగ్ రిలీఫ్ దొరికినట్లే. రైతుబిడ్డగా సోషల్ మీడియాలో మంచి గుర్తింపు తెచ్చుకున్న పల్లవి ప్రశాంత్ కామన్ మ్యాన్ గా బిగ్ బాస్ రియాల్టీ షోలోకి అడుగుపెట్టాడు. తన ఆట తీరుతో.. ప్రవర్తనతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుని సీజన్ 7 విజేతగా నిలిచాడు. కానీ విన్నర్ అయ్యాక కొన్ని గంటల్లోనే అల్లర్ల కేసులో అరెస్ట్ అయ్యాడు. ఫినాలే రోజు అన్నపూర్ణ స్టూడియో ఎదుట ప్రశాంత్ అభిమానులు విధ్వంసం సృష్టించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేశారు. బిగ్ బాస్ కంటెస్టెంట్స్ పై దాడికి పాల్పడ్డారు. లా అండ్ ఆర్డర్ అదుపుతప్పడంతో పోలీసులు.. ప్రశాంత్ ను స్టూడియో వెనక గేటు నుంచి వెళ్లాలని ఎలాంటి ర్యాలీలు తీయకూడదని సూచించారు . కానీ పోలీసుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ తన ఫ్యాన్స్ మధ్యకు వచ్చి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించాడు ప్రశాంత్. దీంతో అల్లర్లు, విధ్వంసం కేసులో ఏ1 గా ప్రశాంత్.. ఏ2గా అతడి సోదరుడి పై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు పోలీసులు. ఇక ఇప్పుడు ఈ కేసులో కోర్టు నుంచి ఊరట లభించడంతో తన ఇన్ స్టాలో ఓ వీడియో షేర్ చేశాడు ప్రశాంత్. “ఎప్పటికైనా న్యాయమే గెలుస్తది” అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. సీఎం రేవంత్ రెడ్డికి సంబంధించిన పాటకు తన వీడియోస్.. లాయర్ మాట్లాడిన వీడియోను జత చేశాడు. ప్రస్తుతం అతడు షేర్ చేసిన వీడియో నెట్టింట వైరలవుతుండగా.. ప్రశాంత్ కు మద్దతు తెలుపుతున్నారు నెటిజన్స్. న్యాయం ఎప్పుడు గెలుస్తుంది.. కాలమే అన్నింటికి సమాధానం చెప్తుంది..అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# సంక్షోభంలో న్యాయవ్యవస్థ

- దేశవ్యాప్తంగా లక్షల్లో అపరిస్కృత వ్యాజ్యాలు
- విచారణ ఖైదీల పేరుతో చేయని నేరానికి శిక్ష అనుభవిస్తున్న అభాగ్యులు
- సర్వోన్నత న్యాయస్థానం వజ్రోత్సవ సంవత్సరంలోనైనా సంస్కరణ, ప్రక్షాళన జరగకపోతే ఎలా ?
- ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణం కాగా ప్రజా చైతన్యంతో ఈ దుర్నీతిని అధిగమించాల్సి ఉంది
- సామాజిక రాజకీయ విశ్లేషకులు వడ్డేపల్లి మల్లేశం



డెస్క్ : 2024 జనవరి 28వ తేదీన సుప్రీంకోర్టు



ఆడిటోరియంలో సర్వోన్నత న్యాయస్థానం వజ్రోత్సవాలను ప్రారంభిస్తూ ప్రధాని సులభతరంగా న్యాయం పొందడం దేశ ప్రజల హక్కు అని దాన్ని అమలు చేయాల్సిన బాధ్యత పాలకులు, న్యాయవ్యవస్థ పై ఉన్నదని సూచన చేసినప్పటికీ న్యాయం ఏరకంగా అందని ద్రాక్షగా మిగిలిపోయిందో ఈ దేశంలో పెండింగ్లో ఉన్న కేసులను బట్టి అంచనా వేయవచ్చు. గత 25 ఏళ్ల క్రితం సుప్రీంకోర్టు స్వర్ణోత్సవాల సందర్భంగా నాటి ప్రధాని వాజ్పేయి న్యాయవ్యవస్థ నత్తనడక సాగడం తగదని తక్షణమే న్యాయం సామాన్యుల ముంగిట నిలవాలని ఆకాంక్షించినప్పటికీ నేటికీ అమలు కాకపోవడం పాలకుల నిర్లక్ష్యం, నిధుల లేమి కూడా ప్రధాన కారణంగా తెలుస్తున్నది. సుప్రీంకోర్టులో 80 వేలకు పైగా కేసులు పెండింగ్లో ఉండగా, 25 హైకోర్టులలో కలిపి 50 లక్షల దాకా విచారణకు నోచుకోవడం లేదని, ఇక జిల్లా తాలూకా కోర్టులో వాటి సంఖ్య సుమారు 4.3కోట్లకు చేరిందని గణాంకాలు తెలియ చేస్తుంటే సమస్య మూలాలను వెతికినప్పుడు కంచె చేనుమేసినట్లుగా ఉన్నది అనడంలో అతిశయోక్తి లేదు. దశాబ్దాల తరబడి కాలయాపన వల్ల కక్షి దారుల్లో ముఖ్యంగా పేదలు నిస్సహాయులై మరింత పేదరికంలోకి నెట్టివేయబడగా విచారణ ఖైదీల పేరుతో సంవత్సరాల తరబడిగా నిర్దోషులైనా



శిక్షించబడడం అనేది ఈ దేశ న్యాయ వ్యవస్థలో కొనసాగుతున్న ఒక అపశృతిగా భావించాల్సిన అవసరం ఉంది. ఇక దిగువ స్థాయి న్యాయస్థానాల్లో 30 ఏళ్లకు పైబడి విచారణకు నోచుకోక పెండింగులో లక్షకు మించి ఉండగా జిల్లా తాలూకా స్థాయి కోర్టులో మంజూరైన 25 వేల న్యాయమూర్తుల కోసం ఉండాల్సిన గదులు, వసతులు, ప్రాథమిక సౌకర్యాలు అత్యంత దయచేసి లో ఉన్నట్టు సుప్రీంకోర్టు అంతర్భాగమైన పరిశోధనా ప్రణాళిక కేంద్ర

నివేదిక చేసిన హెచ్చరిక మన పాలనలోని డొల్లతనం మాటల్లోని తీపితనాన్ని తెలియకనే తెలియజేస్తున్నది. హైకోర్టులలో 350 దిగువ కోర్టులలో 5300 వరకు న్యాయమూర్తుల ఖాళీలు పేరుకుపోయినప్పుడు కేసుల పరిష్కారం దశాబ్దాలు పట్టకపోతే ఏమవుతుంది.?



## అపరిస్కృత వ్యాఖ్యాలు - మౌలిక కారణాలు - కీలక వ్యక్తుల చురకలు

దేశవ్యాప్తంగా కేసులు భారీ ఎత్తున పేరుకు పోవడానికి గల మౌలిక కారణాలను అన్వేషించకుండా, బాధ్యులను గుర్తించకుండా, కావాలని చేస్తున్న నేరస్తులను తొక్కి పెడుతున్న వారిని గుర్తించకుండా ఈ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనలేము. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి పెండింగ్ కేసులలో 50 శాతం దాకా ప్రభుత్వాలే కక్షిదారులన్న వాస్తవాన్ని గుర్తించాలి. మాజీ సిజెఐ జస్టిస్ ఎన్వి రమణ ప్రస్తావించిన ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానం ఉమ్మడిగా ఆలోచిస్తే కానీ పరిష్కారం లభించదు. న్యాయ వ్యవస్థను కుంగ దీస్తున్న మౌలిక అంశాలపై భారత ప్రధాన న్యాయమూర్తి గౌరవ జస్టిస్ చంద్ర చూడ్ చేసిన సూచనలను ప్రభుత్వం తన విధానపరమైన నిర్ణయాలతో పరిష్కరించే ప్రయత్నం చేయాలి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై సిబిఐ నమోదు చేసిన కేసులు ఇప్పటివరకు మూడు వేల సార్లకు పైగా వాయిదా పడ్డాయని ఇటీవల సుప్రీంకోర్టులో దాఖలైన వ్యాజ్యం ఈ దేశంలో న్యాయ వ్యవస్థ కొట్టుమిట్టాడుతున్న సంస్కృతికి నిదర్శనం కాదా? న్యాయ వ్యవస్థలో ఈ వాయిదాల పర్వాన్ని నిర్లక్ష్యాన్ని వివక్షతను ఎండగట్టాలని చీఫ్ జస్టిస్ చేసిన సూచనను సంబంధిత రంగాలు అమలు చేసినప్పుడే నేరస్తులకు శిక్ష పడి నిర్దోషిలకు విముక్తి లభిస్తుంది. ఈ రెండింటికి విఘాతం కలుగుతున్న వాయిదాల పరువాన్ని వెంటనే నిరోధించాల్సిన అవసరాన్ని ఈ పరిస్థితులు తెలియచేస్తున్నాయి .

## ఆచరించదగు కొన్ని సూచనలు

సరళమైన భాషలో తీర్పులు ఇవ్వాలని ప్రాంతీయ ప్రజల భాషల్లోకి అనువదించాలని కొన్ని సంస్కరణలు తీసుకురావడం ద్వారా ఖాళీల భర్తీ మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయడం ప్రధానమని ప్రధాని చేసిన సూచన తక్షణమే అమలుకు నోచుకోవాలి. ప్రభుత్వం న్యాయవ్యవస్థ అంతర్గత రంగాలు పరస్పరం సమన్వయంతో వ్యవ హారించినప్పుడు న్యాయ వివాదాలను పరిష్కరించవచ్చునని కాలయాపన తగ్గించవచ్చునని ప్రధాని చేసిన సూచన అమలుకు నోచుకుంటే మంచిది. ఇక న్యాయవ్యవస్థలో సెలవుల తగ్గింపు ప్రతిపాదన స్థాయిలోనే దశాబ్దాలు గడిచిపోతుంటే వివాదాల పరిష్కారం ఎలా పుంజుకుంటుంది అని ప్రస్తుత సిజెఐ చేసిన హెచ్చరికను అమలులోకి తీసుకురావాలి. అత్యవసర విభాగాలైన ఆసుపత్రి విద్యుత్ నీటి సరఫరా మాదిరిగా సెలవులకు అధిక ప్రాధాన్యత ఇవ్వకుండా సేవలంది ంచడానికి న్యాయవ్యవస్థ ఎందుకు వెనకాడుతు న్నదని 2014లోనే జస్ట్ ఆర్ఎం లోథా వేసిన ప్రశ్నకు తగిన ఆచరణతో సమాధానం వెతకాలి సెలవుల పేరుతో కోర్టులకు తాళాలు వేయకుం డా అత్యవసరమైతే తప్ప న్యాయమూర్తులు సెలవులు తీసుకోకుండా సామాజిక బాధ్యతగా కేసుల పెండింగు పరిష్కరించడానికి న్యాయవ్యవస్థ కృషి చేస్తే ప్రస్తుతం ఉన్న వేగానికి అదనంగా 26% పెండింగును తరిమికొట్టవచ్చని ఆనాటి విశ్లేషకులు అభిప్రాయ పడిన తీరు వజ్రోత్సవాల వేలనైనా ఆచరణకు నోచుకోవాలి. గతంలోలా కమిషన్ కూడా వ్యవస్థలో సెలవుల తగ్గింపు, పనిగంటల పెంపుదల, నిబద్ధత కారణంగా పెండింగ్ కేసులను భారీగా తగ్గించవచ్చునని చేసిన సూచన అమలు చేయడానికి కేంద్రం న్యాయవి భాగం పూనుకోవాలి. ఇప్పటికీ న్యాయమూర్తుల తీర్పుల విషయంలో రాజకీయ జోక్యం అంతర్భాగంగా కొనసాగుతున్నదని స్వేచ్ఛను ఇవ్వడం ద్వారా మరింత పారదర్శక తీర్పులను అందించడానికి అవకాశం ఉంటుందని అప్పుడే ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం పెరుగుతుందని రాజకీయ న్యాయ నిపుణులు భావిస్తున్న విషయం కూడా అమలుకు నోచుకోవాలి. మేడిపండు లాంటి మాటలు ప్రభుత్వాలు ఎన్ని మాట్లాడినా నిబద్ధత కొరవడి నిధుల విడుదలలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ఆ మాటలకు అర్థం ఏమున్నది? ప్రజా చైతన్యం, ప్రజాస్వామ్యవాదులు, మానవ హక్కుల ఉద్యమకారుల పోరాటాలు కూడా ప్రభుత్వం పైన ఒత్తిడి చేసినప్పుడు మాత్రమే నిస్సహాయులై నిర్దోషులైన వారికి విముక్తి లభిస్తుంది నిజమైన న్యాయమంటే అదే.

# ట్రాఫిక్ రూల్స్ మారాయ్.!



- గీత దాటితే అంతే సంగతి

**తరంగాలు/విజయవాడ :** రోడ్డు ప్రమాదాలతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడానికి ఏపీ పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోకి వచ్చే భారీ వాహనాల రాకపోకల్ని పూర్తిగా నిషేధించారు. అనుమతి ఉన్న వాహనా లకు సైతం నిర్ణీత సమయాలు కేటాయించారు. ఈ ఉత్తర్వులు తక్షణం అమలులోకి వస్తాయని, అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ప్రైవేటు బస్సుల రాత్రి 10 తర్వాత మాత్రమే సిటీలోకి ప్రవేశించాలి. అలాగే ఉదయం 8 గంటలలోగా ఆ బస్సులు నగరం బయటకు వెళ్లిపోవాలని సూచిం చారు. నగరంలో ఉన్న రహదారులను రూట్లుగా పోలీసులు విభజించారు. వీటిలో కొన్నింటిలో కొన్ని రకాలైన వాహనాలను నిషేధించడం, నిర్దేశిత సమయాలు కేటాయించడం చేశారు. ఈ మార్గాల్లో ప్రత్యేక సందర్భాల్లో ఆయా వాహనాలు ప్రయాణిం చాలంటే తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చే 10 టన్నుల కంటే ఎక్కువ బరువుతో కూడిన కమర్షియల్ వాహనాలు నగరంలోకి ప్రవేశించడాన్ని పూర్తిగా నిషేధించారు. లోకల్ లారీలతో పాటు నిర్మాణ సామాగ్రి తరలించే 10 టన్నుల కంటే ఎక్కువ బరువుతో కూడిన వాహనాలు రాత్రి 11 ఉదయం 7 గంటల మధ్య మాత్రమే నగరంలో సంచరించాలి. డీసీఎం, ఐచర్, స్వరాజ్ మజ్దా వంటి మధ్య తరహా గూడ్స్ వాహనాలు 3.5 టన్నులు, 12 టన్నుల మధ్య బరువుతో కూడినవి మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 వరకు, రాత్రి 9 నుంచి ఉదయం 8 వరకే మాత్రమే తిరగాలి. ప్రైవేట్ బస్సులు కేవలం రాత్రి 10 నుంచి ఉ. 8 గంటల మధ్యనే నగరంలో ప్రయాణించాలి. అత్యంత నెమ్మదిగా నడిచే కేటగిరీకి చెందిన చేతితో తోసే బళ్లు, వివిధ రకాలైన జంతువులులాగే బళ్లు, సైకిల్ రిక్షాలు, ట్రాక్టర్లు తదితరాల సంచారాన్ని నగరంలోని కీలకమైన 61 రూట్లలో నిషేధించారు. భవన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను తరలించే వాహనాల్లో 2 నుంచి 6 టన్నుల మధ్య బరువు కలిగినవి ఉ. 11.30 నుంచి సాయంత్రం 5, రాత్రి 10 నుంచి ఉదయం 9 మధ్య సంచరించాలి. వీటిలో 10 టన్నులు అంతకంటే ఎక్కువ బరువుతో కూడిన వాహనాలు కేవలం రాత్రి 11 నుంచి ఉదయం 7 గంటల మధ్య మాత్రమే నగరంలో సంచరించాలి.

# చిదంబర ఆలయం లెక్కలు తేలాల్సిందే

- మద్రాసు హైకోర్టు కీలక ఆదేశాలు..



**డెస్క్ :** చిదంబరం ఆలయం లెక్కలపై దశాబ్ద కాలంగా ఆలయ అర్చక బృందానికీ, ప్రభుత్వానికీ మధ్య జరుగుతున్న వివాదం. తాజాగా మద్రాసు హైకోర్టు దీక్షితుల వర్గానికి నోటీసులు జారీ చేయడంతో ఈ వివాదం మళ్లీ రాజుకుంది. చిదంబరం నటరాజస్వామి ఆలయ సంపద వివరాలు, ఆదాయం, ఖర్చుకి సంబంధించిన పూర్తి వివరాలు చెప్పాలని గత ఏడాది ప్రభుత్వం నోటీసులను పంపించడంపై దీక్షితుల వర్గం తప్పుపట్టాయి. నటరాజస్వామి ఆలయ సంపద పై రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అధికారం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. 2014 సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన తీర్పు ప్రకారం ఆలయానికి సంబంధించిన పూర్తి హక్కులు తమవేనని దీక్షితులవర్గంవారు చెబుతున్నారు. దేవాదాయ శాఖ ఉత్తర్వులను ఖండిస్తూ రాష్ట్రపతి , ప్రధానికి, రాష్ట్ర గవర్నర్ కి ఆలయ దీక్షితులు ఇప్పటికే ఓ లేఖ రాసినట్లు తెలుస్తోంది.

నటరాజస్వామీ ఆలయం విషయం లో ప్రభుత్వ ప్రమేయాన్ని తాము ఒప్పుకోమనీ, ఆలయ సంపద విషయంలో ప్రభుత్వంతో ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధమంటూ దీక్షితుల వర్గం హెచ్చరికలు జారీ చేశారు. గత నాలుగు నెలలుగా స్తబ్దుగా ఉన్న వివాదం తాజాగా మద్రాస్ హైకోర్టు నోటీసులతో చర్చనీయాంశంగా మారింది. ఆలయ నిర్వహణ, ఆస్తులు, ఆదాయం , భక్తుల పట్ల దీక్షితుల వర్గం చూపిస్తున్న వివక్ష పట్ల తమిళనాడు ప్రభుత్వం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. ఆలయానికి వచ్చే ఆదాయం లెక్కలతోపాటు భక్తులకు దర్శన విషయాల్లో ఆంక్షలు పెట్టడంపై భక్తుల్లో వ్యతిరేకత వస్తోందన్న అభిప్రాయాన్ని కోర్టు దృష్టికి తీసుకు వెళ్లింది. ప్రభుత్వం. నటరాజస్వామి ఆలయం మూల విరాట్టు వెనుక వైపు నుంచి దర్శించుకునే అవకాశం ఉంది. దానినే ఆరుద్ర దర్శనం అంటారు. ఈ ఆరుద్ర దర్శనం దీక్షితులు, వారి కుటుంబ సభ్యులకు తప్ప సామాన్యులకు అవకాశం ఇవ్వడం లేదు. ఈమేరకు ప్రభుత్వ పిటిషన్ వేసింది. దీంతో విచారణకు స్వీకరించిన హైకోర్టు చిదంబరం ఆలయం నిర్వహణ చేపడుతున్న దీక్షితులకు నోటీసులు జారీచేసింది. నాలుగేళ్లుగా ఆలయానికి వచ్చిన ఆదాయం తాలుకు వివరాలు, ఆరుద్ర దర్శనం అమలు కు సంబంధించిన పూర్తి వివరాలు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

# సన్ ఫ్లవర్ రైతులను ఆదుకోండి

- హరీశ్ రావు




**తరంగాలు/హైదరాబాద్ :** సన్ ఫ్లవర్ రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ట్విట్టర్ వేదికగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. ఈ ఏడాది సన్ ఫ్లవర్కు మద్దతు ధర క్వింటాల్కు రూ.6,760 ఉండగా రైతులు రూ.5 వేల లోపే అమ్ముకుంటున్నారు. రైతులు మద్దతు ధర లేక క్వింటాల్కు రూ.2వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగులో చేసిని విషయాన్ని గుర్తు చేశారు. గతంలో మాదిరిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

# రైతు మృతిపై కేసు నమోదు



**పంజాబ్ :** పంజాబ్ ఖరౌరీ సరిహద్దులో కాల్పుల్లో రైతు శుభకరణ్‌సింగ్ మృతికి సంబంధించిన ఘటనపై హైకోర్టు రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పిటిషన్‌ను తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం విచారణ జరిపించాలని కోరారు. రైతుల ఉద్యమానికి సంబంధించి ఇప్పటికే హైకోర్టులో రెండు పిటిషన్లు విచారణలో ఉన్నాయి. తాజాగా రైతు మృతిపై కేసు నమోదైంది. ఈ నెల 29న పిటిషన్‌ను విచారణకు రానున్నది. న్యాయవాది హరీందర్ సింగ్ ఇషార్ కోర్టులో పిటిషన్ వేశారు. ఖనౌరీ సరిహద్దుల్లో బుల్లెట్ గాయంతో రైతు మృతి చెందాడని ఆయన ఆరోపించారు. ఇది చాలా తీవ్రమైన విషయమని.. దీనిపై హైకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారించాలని కోరారు. ఇదిలా ఉండగా.. పంజాబ్, హర్యానాకు చెందిన రైతులు పంటలకు మద్దతు ధరతో పాటు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మళ్లీ నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునివ్వగా.. పోలీసులు వారిరి పంజాబ్, హర్యానా బార్డర్‌లో అడ్డుకున్నారు. ఆయా ఈ క్రమంలో ఆందోళనకారులు, పోలీసులకు మధ్య ఘర్షణ పంజాబ్, హరియాణా సరిహద్దులోని ఖనౌరీ వద్ద హింస చెలరేగింది. ఈ ఘటనలో 21 ఏళ్ల యువ రైతు శుభ కరణ్ సింగ్ ప్రాణాలు కోల్పోయాడు. తలకి బులెట్ తగలడంతో మృతి చెందాడు. మరో ఇద్దరికి గాలయ్యాయి.

## అంగ్ ప్రదక్షిణం టోకెన్ల విడుదల..!



**తరంగాలు/తిరుమల:** తిరుమల శ్రీవారి భక్తులకు అలెర్ట్. మే మాసానికి సంబంధించిన అంగ్రప్రదక్షిణ టోకెన్ల కోటాను శుక్రవారం (23న) ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ తెలిపింది. శ్రీవాణి ట్రస్టు టికెట్స్ ఆన్‌లైన్ కోటాను ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనున్నట్లు పేర్కొంది. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారు శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రవేశం దర్శనం కల్పించనుండగా.. దర్శనం టికెట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేయనున్నట్లు తెలిపింది. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కోటాను ఈ నెల 24న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలోని వసతి గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నది. అయితే, ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు బుక్ చేసిన వారికి వసతి గదులు కేటాయించనున్నారు. 27న ఉదయం 11 గంటలకు శ్రీవారి సేవ, మధ్యాహ్నం 12గంటలకు నవనీత సేవ, మధ్యాహ్నం 2 గంటలకు పరకామణి సేవ కోటాను విడుదల చేయనున్నట్లు తెలిపింది.

## వైసీపీ నేతలు ఈసీ ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారు



**తరంగాలు/అమరావతి :** ఎన్నికల విధుల్లో వలంటీర్లు పాల్గొనాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలను కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తెలుగుదేశం ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తీసుకెళ్లారు. సాక్ష్యాధారాలతో సహా గురువారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. వలంటీర్లు ఎన్నికల విధుల్లో ఉండరాదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలను అధికార నాయకులు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వానికి అనుకూలంగా ప్రచారం చేయాలని మంత్రులే బహిరంగంగా చెబుతున్నారన్నారు. వృద్ధులు, వికలాంగుల పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులో వలంటీర్ల ప్రమేయం లేకుండా సీఈవో, డీఈవో, ఆర్వోలకు ఎన్నికల కమిషన్ వెంటనే ఆదేశాలివ్వాలని కోరారు.

## ఆప్, కాంగ్రెస్ మధ్య తేలిన సీట్ల లెక్క





**ఢిల్లీ:** వచ్చే లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటాలని ప్రధాన రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. కలిసి బరిలోకి దిగి బీజేపీని గద్దె దింపాలని వ్యూహ రచన చేస్తున్నాయి. ఉత్తర ప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీతో కాంగ్రెస్ పార్టీ సీట్ల లెక్క తేలింది. ఆ వెంటనే ఆమ్ ఆద్మీ పార్టీతో కలిసి కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాలపై క్లారిటీ వచ్చింది. ఢిల్లీ, గుజరాత్, అసోం, హర్యానాలో కాంగ్రెస్- ఆప్ కలిసి పోటీ చేస్తోన్న సంగతి తెలిసిందే. సీట్ల గురించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పలుమార్లు చర్చించి ఫైనల్ చేశారని విశ్వసనీయ సమాచారం. ఢిల్లీలో ఆప్ 4 లోక్ సభ స్థానాల్లో పోటీ చేయనుంది. 3 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు బరిలోకి దిగుతారు. గుజరాత్‌లో ఆఫ్ రెండు చోట్ల, హర్యానా, అసోంలో ఒక్కో చోట ఆప్ అభ్యర్థులు పోటీలో ఉంటారు. ఉత్తర ప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ 63 చోట్ల తమ అభ్యర్థులను బరిలోకి దింపనుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 17 చోట్ల బరిలో ఉంటారు. మధ్యప్రదేశ్‌లో మొత్తం 29 లోక్ సభ స్థానాలు ఉన్నాయి.

# ఆందోళనకు రెండు రోజులు బ్రేక్

**ఢిల్లీ:** ఆందోళనకు రెండు రోజుల పాటు బ్రేక్ ఇవ్వాలని రైతు సంఘాలు నిర్ణయించాయి. రేపు భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నాయి. ఆందోళన చేస్తున్న రైతులపై నిన్న పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో పలువురు రైతులు గాయపడ్డారు. కనౌరి బార్డర్‌లో యువరైతు మృతి చెందాడు. దీంతో రైతు సంఘాలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పోలీసుల దాడిలోనే రైతు ప్రాణం కోల్పోయాడని ఫైర్ అవుతున్నాయి.

**రైతుల డిమాండ్లు..**

పంటలకు కనీస మద్దతు ధరకు హామీ ఇచ్చే చట్టం. ఇది రైతులకు ఇది కీలకమైన జీవనాధారం.

విద్యుత్ సవరణ చట్టం 2020ని రద్దు చేయాలి.



ఉత్తరప్రదేశ్ లఖింపూర్ ఖేరీలో మృతి చెందిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి.

2020లో రైతుల ఉద్యమంలో పాల్గొన్న వారిపై నమోదైన కేసుల్ని ఉపసంహరించుకోవాలి.

స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి.

రైతులకు రుణమాఫీ చేయాలి.

కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోవడం, డిమాండ్లను నెరవేర్చకపోవడంతో.. అన్నదాతలు తాజాగా మరోసారి కదం తొక్కారు. చలో ఢిల్లీ పేరుతో హస్తినలో పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల నుంచి ట్రాక్టర్లతో హస్తినకు చేరుకుని ఆందోళన నిర్వహిస్తున్నారు. 2020-21 సమయంలో తామంతా ఉద్యమించినప్పుడు డిమాండ్లు నెరవేరుస్తామని హామీ ఇచ్చిన కేంద్రం వాటిని నెరవేర్చ లేదని.. ఇప్పుడు ఆ హామీలను సాధించుకోవడం కోసమే ఈ భారీ ఆందోళన చేపట్టామని రైతులు చెప్తున్నారు.

# ఏబీవీపీ గుండాల భౌతిక దాడులను ఖండించాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏబీవీపీ గుండాల దిష్టిబొమ్మ దగ్ధం**

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**

14



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** గురువారం రోజున సాకరాశికుంట జంక్షన్లో భారత విద్యార్థి ఫెడరేషన్ - ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కూకట్ పల్లిలోని జెఎన్టియూహెచ్ క్యాంపస్ లో ఎస్ఎఫ్ఐ నాయకులపైన భౌతిక దాడులు చేసిన ఏబీవీపీ గుండాల దాడులను ఖండిస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ జేఎన్టీయూహెచ్ లో విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి ఎస్ఎఫ్ఐ బృందం వెళ్లి అక్కడ విద్యార్థుల సమస్యలు తెలుసుకుని తిరిగి వస్తున్న క్రమంలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కార్తీక్ మరియు నాయకుల పైన ఏబీవీపీ గుండాలు దిలీప్ తో పాటు 12 మంది ఏబీవీపీ గుండాలు బూతులు తిడుతూ వారి చొక్కాలను చించి గాయపరిచారని అన్నారు గత కొంతకాలంగా జేఎన్టీయూహెచ్ లో ఏబీవీపీ నాయకులు అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై ఓర్వలేక దాడులు చేస్తున్నారని అన్నారు విద్యార్థుల సమస్యలపై నికరంగా పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ ఎదుగుదలను చూసి ఓర్వలేక భౌతిక దాడులను చేస్తున్నారని అన్నారు గతంలో కూడా సంగారెడ్డి మహబూబ్ నగర్ కరీంనగర్ జిల్లాలోని ఎస్ఎఫ్ఐ నాయకుల పైన భౌతిక దాడులు చేశారని ఇకమీదట కూడా ఇలాగే జరుగుతుంటే సహించేది లేదని అన్నారు నిజంగా ఏబీవీపీకి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థుల సమస్యలపై పోరాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా మహేష్, అరుణ్, ఈశ్వర్, సాగర్, సంతోష్, శ్రీకాంత్, నిఖిల్, కార్తీక్ పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దానం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** ఖమ్మం రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆలింగనం చేసుకుని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఖమ్మం మార్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంపటి ఉపేందర్ నాయకత్వాన అదాలత్ నరేందర్, ఎస్.కే.జానీమియా, తక్కళ్లపల్లి అశోక్,కత్రం శేషగిరి,వీరబోయిన నవీన్, నామాల నర్సింహారావు, ఇనుగుర్తి శంకరాచారి,నూనావత్ కిషన్,మద్దిశెట్టి రాంమూర్తి,అక్కినపల్లి శ్రీకాంత్,గోవింద్ భద్రం, కందుకూరి వెంకట్, ఏ.దిలీప్, వెంపటి వెంకటేశ్వర్లు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాలతో సత్కరించారు. బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు అందె రవికుమార్ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్త,సినీ నటుడు తల్లెడ వెంకన్న, రాజధాని ల్యాబ్స్ ఎండీ అనపర్తి రాజ్ కుమార్, నటుడు, దర్శకుడు చిలువేరు నవీన్, మణుగూరుకు చెందిన బొంతు నరేష్, సోషలిస్టు విద్యార్థి సంఘం నాయకులు నక్క వెంకటేష్ తదితరులు ఎంపీ వద్దిరాజును శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఖమ్మం నగర నాయీ బ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు ఏలేటి వెంకటప్పయ్య,నార్సింగి మునిసిపల్ కౌన్సిలర్ పత్తి ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు గోపాల్ గణేష్, ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం నివాసి కారుపోతుల నరేష్, కేసముద్రం మండలం నారాయణపురంకు చెందిన ధరావత్ రవికుమార్ తదితరులు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛాలిచ్చి హృదయ పూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

## రైస్ మిల్లు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వినర్ తక్కళ్లపెల్లి రవీందర్ రావు





**మల్లంపల్లి / తరంగాలు :** ములుగు జిల్లా మల్లంపల్లి మండల సమీపంలో గురువారం మనోహర్ చారి నూతనంగా ఏర్పాటు చేసిన యం ఏ యం వి ఇండస్ట్రీస్ రైస్ మిల్ ను కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వినర్ తక్కళ్లపెల్లి రవీందర్ రావు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరి ధాన్యానికి మద్దతు ధర ప్రకటించడంతో వరి సాగు ఎక్కువ మొత్తంలో కావడంతో రైస్ మిల్లు ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు వల్లే శ్రీనివాస్,నర్సంపేట కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గుగులోతు కిషన్, నునవత్ మోహన్,కొనకటి రాజు, లింగాల మల్లికార్జున్, కొనకటి సుధన్, గాలి దేవేందర్, తండా వెంకన్న, చేపూరి సత్య నారాయణ,పిల్లల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ తల్లులని దర్శించుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం







**పినపాక/తరంగాలు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామపంచా యతీ పరిధిలోని తోగ్గూడెం గ్రామంలో గల సమ్మక్క సారలమ్మ మినీ మేడారంలో ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం డోలికొమ్ముల డాన్సులతో ఆహ్లాద కర వాతావరణంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమ్మక్క సారలమ్మ లకు బంగారం తల మీద పెట్టుకొని తల్లులకి మొక్కులు చెల్లించుకొని తల్లుల దీవెనలు తీసుకున్నారు.ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆయన కోరారు.

## ఎంపీడీఓని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ దుర్గ భవాని



**పినపాక/తరంగాలు :** భద్రాద్రి కొత్తగూడెం పినపాక మండలం ఎంపీడీఓ ఆర్ రామకృష్ణ ను పినపాక మెడికల్ ఆఫీసర్ లక్కీ దుర్గా భవాని, జానంపేట మెడికల్ ఆఫీసర్ శృతి ఇద్దరూ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క ను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

మాదిగ ఐక్య సంక్షేమ సంఘం రాజకీయాలకతీతంగా ఉండాలి

## వరంగల్ జిల్లా ఇన్చార్జ్ నిరంజన్ మాదిగ



**తరంగాలు /సంగెం :** మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) సంగెం మండల కన్వీనర్ గా మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన చిర్ర రాజు మాదిగను గురువారం నియమిస్తూ నియామక పత్రాన్ని వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి సూరారపు నిరంజన్ మాదిగ మండల కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా నిరంజన్ మాదిగ మాట్లాడుతూ సంగెం మండలంలోని వివిద గ్రామాల్లో ఉన్న మాదిగలంతా ఒకే తాటిపై రావాలని పిలుపునిచ్చారు. మాదిగలు రాజకీయాల కతీతంగా పనిచేయాలన్నారు. మాదిగల ఐక్య సంక్షేమ సంఘం అధ్వర్యంలో ప్రత్యేక మాదిగల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి సూరారపు నిరంజన్ మాదిగ,పసునూరి భాస్కర్ మాదిగ,పరికి యాకయ్య మాదిగ ,పరికి దయాకర్ మాదిగ, చిర్ర ఏలియ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కుంటపల్లి కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక




**తరంగాలు /సంగెం :** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలతో సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొ ల్లేటి మాధవరెడ్డి అధ్యక్షతన కుంటపల్లి కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పెంతల ప్రతాప్ రెడ్డి,గౌరవ అధ్యక్షులుగా రౌతు నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆకుల శివ రాజ్యం, సహాయ కార్యదర్శిగా పులుపాటి మధుసూదన్,గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిర్ర గోపి, ఉపాధ్యక్షులుగా జున్నయాకయ్య మరియు రౌతు కోటి, కిసాన్ సెల్ అధ్యక్షులుగా జున్న రాజమల్లు, బీసీ సెల్ అధ్యక్షుడుగా జున్న రాజ్ కుమార్ యూత్ అధ్యక్షుడుగా కావటి రాజు, ప్రచార కార్యదర్శిగా జున్న రమేష్ ,ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా చిర్ర సునీల్ లను ఎన్నుకోవడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ ,జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, మండల నాయకులు జనగాం రమేష్, ఇండ్ల రవి,మండల యూత్ అధ్యక్షుడు ఆగపాటి రాజు,తీగల రాజేష్ గౌడ్, దండా నరేష్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండేటి రాజకుమార్,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గుండేటి శ్రీకర్, యార వీరారెడ్డి,భోల్ల శ్రావణ్, జక్క శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



కరకగూడెం మండలం చిరుమళ్ళ పంచాయితీ పరిధిలోని అడవిలో కొలువు తీరిన సమ్మక్క, సారలమ్మ జాతర.. గురువారం వనం నుంచి గద్దెలపై కొలువు తీరిన వనదేవతలు.. మొక్కులు చెల్లించుకున్న భక్తులు..

# నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం పనులు పూర్తి చేయాలి

- పల్లెల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు పెద్దపీట...
- త్వరితగతిన పనులు పూర్తి చేయాలి...
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి...





**తరంగాలు/తొర్రూర్:** పల్లెలు, గిరిజన తండాలను ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు.గురువారం ఉదయం మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో కంఠయపాలెం గ్రామంలో 15 లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులను, టిక్యా తండా గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం, 5లక్షలతో సీసీ రోడ్డు పనులకు , పెద్దామంగ్య తండా హ్యాబిటేషన్ చిన్నమంగ తండాలో 5లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులకు, భోజ్య తండా లో 5 లక్షలతో సీసీ రోడ్ల పనుల నిర్మాణాలకు కొబ్బరికాయలు కొట్టి ఏర్పాటుచేసిన శిలాఫలకాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానంగా ప్రజల అవసరాల మేరకు ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిధులు రావడం సంతోషకరమని, నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణం , సీసీ రోడ్ల నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో చేయాలని వీలైనంత త్వరగా ప్రారంభించి పూర్తయ్యేటట్లు సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి అంజయ్య, జెడ్పిటిసి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, పి ఆర్ ఏ ఈ యుగంధర్, స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్, పంచాయత్ సెక్రటరీ మౌనిక, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సుంచు సంతోష్, నరేందర్ రెడ్డి, సోమా రాజశేఖర్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫేరెవెల్ డే వేడుకలు




**పినపాక/తరంగాలు :** పినపాక మండలం లోని బయ్యారం క్రాస్ రోడ్ నందు గల ఎక్సలెంట్ బాషా హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన ఫెరెవెల్ డే కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఎక్సెలెంట్ స్కూల్ అఫ్ గ్రూప్ అఫ్ చైర్మన్ ఎండీ ఖాదర్ హాజరయ్యారు. ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ లో బుధవారం రాత్రి ఫేరెవెల్ డే ఏర్పాటు చేశారు.తొలిత తొమ్మిది వ తరగతి, పదవ తరగతి విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం వారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీకు పరీక్షల సమయం చాలా దగ్గరలో ఉన్నాయి,పరీక్షలు ఇంకా కొన్ని రోజులు మాత్రమే ఉన్నాయి కాబట్టి విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, మీ తల్లి దండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని అన్నారు. అనుభవం ఉన్న




ఉపాధ్యాయుల సలహాలు, సూచనలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన అన్నారు. గత సంవత్సరం లో పదవ తరగతి విద్యార్థులు గణితంలో 10 GPA పాయింట్స్ సాధించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. ఎక్సెలెంట్ స్కూల్ గ్రూప్ అఫ్ కరెస్పాండంట్ ఎండీ యూసుఫ్ షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువులో బాగా రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే కష్టపడి చదవడం అలవాటు చేసుకోవాలని మొదటి 20 సంలు కష్టపడి చదివితే తరువాత 40 సంలు సుఖం గా జీవించొచ్చు అని అన్నారు. సాంస్కృతిక అంశాలు వచ్చిన అతిధులను ఆకుట్టుకున్నాయి. అమ్మాయిలు, అబ్బాయిలు పోటీ పడి నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్, ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్స్ ఎండీ యాకుబ్ షరీఫ్, ఎండీ ఖాన్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన అంగారుగూడెం గ్రామస్తులు

- గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి

**పినపాక/తరంగాలు:** కరకగూడెం మండల పంచాయతీ పరిధిలోని అంగారుగూడెం గ్రామస్తులు గురువారం నాడు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారి గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. పిల్లలు చదువుకోడానికి బయటకు రావాలన్న, వైద్య మరియు రవాణా కార్యకలాపాలకు సరైన రోడ్డు మార్గం లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.



వర్షాకాలం వస్తే మా గ్రామానికి ఇతర గ్రామాలతో పూర్తిగా కార్యకలాపాలు మూసుకుపోతున్నాయి. రోడ్డు సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు . ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి త్వరలో గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వారు తెలిపారు. కరకగూడెం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కుల ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో జరుగుతున్నటు వంటి సమస్యలను కూడా ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాందాస్, కొమరం శ్రీను, కొమరం రమేష్, కుంజా రాము, సోడె దేవయ్య, సోడే భీమయ్య, మడకం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.